హైదరాబాద్ వార్త

కాసాని జ్ఞానేశ్వర్ ప్రమాణస్వీకార కార్యక్రమం విజయవంతం చేద్దాం

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

సమావేశంలో ప్రసంగిస్తున్న పి.సాయిబాబా

ధర్నాచౌక్, నవంబర్ 9, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షునిగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా పిలుపునిచ్చారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం కాసాని జ్ఞానేశ్వర్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించి, అనంతరం అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం ర్యాలీగా ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌కు చేరుకుంటారని వివరించారు. ఉదయం పదిగంటలకు నిర్వహించే ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల కిషోర్, ప్రధానకార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, ఎం.కే.బోసు, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

చలితో వణికిపోతున్న నగరం

పడిపోతున్న ఉష్ణోగ్రతలు • అజాగ్రత్తగా ఉంటే రోగాల భారినపడే అవకాశం

హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో చలి తీవ్రత పెరిగింది. చల్లని గాలులు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు కనిష్టస్థాయికి పడిపోయినట్లు హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. నగరంలో చాలాచోట్ల 15డిగ్రీల సెల్సియస్, అంతకంటే తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపారు. ఉదయం పొగమంచు కురుస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజుల నుంచి సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. నవంబర్ నెలలో సగటు కనిష్ట ఉష్ణోగ్రత 19.03 డిగ్రీల సెల్సీయస్‌గా నమోదైంది. ఇక గురువారం రోజు 11నుంచి 15డిగ్రీల సెల్సీయస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ వెచ్చని దుస్తులు ధరించాలని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలు బయటకు పంపించొద్దని సూచిం చారు. కాగా బుధవారం మల్కాజ్‌గిరిలో 13.3డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత్తలు, రాజేంద్రనగర్‌లో 13.7డిగ్రీల సెల్సియస్, సికింద్రాబాద్ లో 14.4డిగ్రీల సెల్సియస్, సరూర్‌నగర్ 14.8డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత్తలు నమోదయ్యాయి.

కనీస జాగ్రత్తలు అవసరం.. చలికాలంలో కనీస జాగ్రతలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్యులు సూచిస్తున్నారు. చాలామంది పిల్లలు సాయంత్రం 7గంటలవరకు ఆరుభయటే ఆడుకుంటూ చల్లటిగాలులతో దగ్గు, జలుబు, జ్వరం భారినపడుతుంటారని వారిని త్వరగా ఇంటికి చేరేలా చూడాలన్నారు. అలాగే ఈకాలంలో వేడిగా ఉనప్పుడుడే ఆహారం తీసుకోవాలని ఎల్లప్పుడూ గోరువెచ్చని నీరు తాగాలని తెలుపుతున్నారు. లేకుంటే పిల్లలలు, పెద్దల్లో న్యుమోనియా, ఇతర శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఉదయం పూట వాకింగ్ వెళ్లే వారు బాగా ఎండవచ్చాక వేళ్తే మంచిది లదంటే సాయంత్రం వేళ్లల్లో వ్యాయామం చేసుకోవచ్చునని సూచిస్తున్నారు. ముఖ్యంగా బయటకు వెళ్లేటప్పుడు ఉన్నిదుస్తులు, చేతులకు గ్లౌజ్‌లు, ముక్కు, చెవులు మూసేలా క్యాపులు ధరించాలని పేర్కొంటున్నారు.

బాలికపై అత్యాచారానికి పాల్పడిన యువకుడు, బాలుడు అరెస్టు

సరూర్‌నగర్, నవంబర్ 9 ప్రభాతవార్త: బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఓ యువకుడితో పాటు బాలుడిని మీర్‌పేట్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. లెనిన్‌నగర్‌కు చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న ఒక బాలిక గత శనివారం సాయంత్రం ఇంటికి వెళ్తుండగా స్థానికంగా ఉండే రతన్‌సింగ్ అనే యువకుడు మరో బాలుడితో కలిసి ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని ఆ తర్వాత వారు నిర్జన ప్రదేశంలో లైంగిక దాడికి పాల్పడిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఫిర్యాదు అందడంతో రంగంలోకి దిగిన మీర్‌పేట్ పోలీసులు ఎల్‌బినగర్ ఎస్‌ఓటి పోలీసుల సహకారంతో నిందితులిద్దరిని అరెస్టు చేశారు. రతన్‌సింగ్‌పై మీర్‌పేట్‌తో పాటు సరూర్‌నగర్ పిఎస్‌లో వివిధ కేసుల్లో ఉన్నట్లు విచారణలో తేలింది. అయితే రతన్‌సింగ్‌ను రిమాండ్ చేసి, మరో నిందితుడైన బాలుడిని జువైనల్ హోమ్‌కు తరలించడం జరిగిందని ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి తెలిపారు.

కార్తీకమాసం సందర్భంగా నల్లకుంటలోని ఓల్డ్ రామాలయంలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ నివాసానికి మర్యాద పూర్వకంగా గవర్నర్ దత్తాత్రేయ వెళ్లారు

ముషీరాబాద్ నియోజకవర్గంలోపార్కుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ముఠాగోపాల్

పనులను ప్రారంభిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ రవిచారి

చిక్కడపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో రూ.40లక్షలతో వాకింగ్ ట్రాక్ మరమ్మత్తు, ట్రాక్ అభివృద్ధి, పార్క్ లాన్ సుందరీకరణ పలు అభివృద్ధి కార్యక్రమాలను రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారితో కలిసి ముఠాగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఠాగోపాల్ మాట్లాడుతూ ఇప్పటికే పార్కు అభివృద్ధి కోసం రూ.42లక్షల నిధులతో ఓపెన్ జిమ్, ఫ్లోరింగ్, పిల్లల ఆటల పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, హార్టికల్చర్ సర్కిల్‌మేనేజర్ రాఘవేంద్రరావు, డీడీ శ్రీదేవి, వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.పాండయ్య, ఆర్.సంతోష్‌గౌడ్, కోశాధికారి రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎంఎన్.రావు, రామ్‌నగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.మోజెస్, దామోదర్‌రెడ్డి, ఎం.వి.జనార్దన్, ఆర్.జయదేవ్, ముచ్చకుర్తి ప్రభాకర్, టెంపుల్ జనార్దన్, కల్యాణ్‌నాయక్, కూరగాయల శ్రీను, సిపిఐ ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి బి.వెంకటస్వామి గౌడ్, బిజెపి నేతలు భరత్‌గౌడ్, కిరణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ రాకను వ్యతిరేకించాలి: ఎఐటియుసి

సమావేశంలో మాట్లాడుతున్న వి.ఎస్.బోస్

సైఫాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ గత 8 సంవత్సరాల కాలం నుంచి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఏఒక్క హామీని అమలు చేయలేదని, తిరిగి మోసపూరిత వాగ్దానాలు చేసేందుకు తెలంగాణ వస్తున్నారని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు. బుధవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన ఎఐటియుసి రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాల్‌రాజ్ అధ్యక్షత వహించారు. వి.ఎస్.బోస్ మాట్లాడుతూ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ వాణిజ్యపరంగా 2021లో ఉత్పత్తి ప్రారంభమై ఒక ఏడాది గడిచిందని మరి ప్రధాని ఇప్పుడు ఎందుకు ప్రారంభించడమని, జాతీకి అంకితం చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధికోసం, రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టడానికి పాత ఫ్యాక్టరీని మళ్లీ ప్రారంభిస్తున్నారని ఆరోపించారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉన్నత విద్యను అభ్యసించిన స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి జాతీయ స్థాయిలో మూడు నోటిఫికేషన్‌లు జారీ చేసి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12న ప్రధాని రాక సందర్భాన్ని పురస్కరించుకుని అన్ని కార్మిక సంఘాలు బ్లాక్ డేను పాటిస్తూ మోదీ గోబ్యాక్ అనే నినాదంతో అన్ని జిల్లాల్లో ఎఐటియుసి నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, ఎండి యూసఫ్, బి.చంద్రయ్య, బి.వెంకటేశం, ఎం.నర్సింహ్మా, విలాస్, పల్లా దేవేందర్‌రెడ్డి, ఓరుగంటి యాదయ్య, ప్రేమ్‌పావని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఆర్‌పీఎఫ్ బ్యాండ్ పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న ఆర్పీఎఫ్ ఐజీ, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ రాజారామ్

మెట్టుగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త: మౌలాలీలోని ఆర్‌పీఎఫ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆర్‌పీఎఫ్ సౌత్ సెంట్రల్ రైల్వే ఆద్వర్యంలో 11వ ఆలిండియా బ్యాండ్ కాంపిటేషన్ పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీలను ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌పీఎఫ్ ఐజీ, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ రాజారామ్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజీ రాజారామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి క్రీడలు, వ్యాయామం, యోగా ఎంతో ముఖ్యం అన్నారు. క్రీడలు సోదరాభావాన్ని, స్నేహభావాన్ని ఎంతో పెంపొందిస్తాయన్నారు. ఈ పోటీలకు దేశంలోని వివిద జోనల్ రైల్వేల నుంచి 205 మంది సిబ్బంది పాల్గొననున్నారు. క్విక్ మార్చ్, స్లోమార్చ్, ఓవర్‌ట్యూర్‌తో పాటు పలు ఈవెంటన్లను నిర్వహిస్తారు. గెలుపొందిన వారికి చివరిరోజు బహుమతులను అందజేయనున్నారు.

నియోజకవర్గాల అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు చేయండి

నగర ఎమ్మెల్యేలతో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఎమ్మెల్యేలతో సమావేశమైన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, నవంబర్ 9,ప్రభాతవార్త: హైదరాబాద్ పరిధిలోని ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు వీలైనంత త్వరగా సిద్దం చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. మేరకు బుధవారం మాసప్‌ట్యాంక్‌లోని తన కార్యాలయంలో పలువురు ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధి పనులకోసం టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. నిధులతో నియోజకవరాల్లో మౌళిక వసతులు కల్పించడంతోపాటు పలు అభివృద్ధి పనులను చేప ట్టామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులకు అదనంగా పట్టణ ప్రగతి కార్యక్రమ నిర్వా హణ కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈనిధులతో పారి శుద్ధ్య నిర్వాహణ, మొక్కల పెంపకం వంటి కార్యక్ర మాలను నిర్వహించాలని సూచించారు. ఇంకా ఈసమా వేశంలో ఆసరా పెన్షన్లు పంపిణీ, దళిత బంధు పథకం అమలు, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ, సీవరేజీ సమస్యల పరిష్కారం నియోజక వర్గాల్లో అభివృద్ధి పనులకోసం నిధులు కేటాయింపు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్, ముఠాగోపాల్, సాయన్నతోపాటు హైదరాబాద్ జిల్లా ప్లానింగ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.సరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేట్‌లో గన్‌తో యువకుడు హల్‌చల్

హైదరాబాద్, నవంబర్ 9,ప్రభాతవార్త: అమీర్‌పేట్ బిగ్‌బజార్‌వద్ద ఓయువకుడు బుధవారం హల్‌చల్ సృష్టించాడు. సమాచారం అందుకున్న పంజాగుట్ట పోలీసులు అక్కడి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. సాయికుమార్ అనే యువకుడు గన్ చూపిస్తూ రోడ్డుపై వెళ్లే పాదాచారులు, వాహనదారులను బెదరగొట్టాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరకుని యువకుడిని స్టేషన్‌కు తరలించారు. అతడి నుంచి పిస్టల్ ఆరు బుల్లెట్ స్వాధీనం చేసుకున్నామని, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని సిఎం హరిశ్చంద్రారెడ్డి తెలిపారు.

పైగా ప్యాలెస్ సమీపంలో మగశిశువు మృతదేహం

కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు

బేగంపేట, నవంబరు 9, ప్రభాతవార్త : బేగంపేట పైగా ప్యాలెస్ సమీపంలోని మజీద్ ఇ నజీరియా సమీపంలో ఒక మగశిశువు మృతదేహం గుర్తించిన జీహెచ్‌ఎంసీ ఉద్యోగి బేగంపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్న బేగంపేట పోలీసులు మృతశిశువు దేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట పైగా ప్యాలెస్ మజీద్ ఇ నజీరయా సమీపంలోని ఫుట్‌ఫాత్ పక్కన రక్తపు మడుగులో మావితో ఒక మగశిశువు మృతదేహం ఉందని, జీహెచ్‌ఎంసీ ఉద్యోగి లింగరాజు గుర్తించి వెంటనే సమాచారాన్ని బేగంపేట పోలీసులకు తెలియజేసారు. ఆ సమయంలో పెట్రోలింగ్ విధులలో ఉన్న కానిస్టేబుల్ ప్రభు ఈ విషయాన్ని బేగంపేట పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని రోజుల వయస్సు ఉన్న మగ శిశువు మృతదేహాన్ని ఎవరు ఈ ప్రాంతంలో పడవేసి ఉంటారు అనే విషయాన్ని దర్యాప్తు చేస్తున్నట్లు సెక్టార్ ఎస్సై సురేష్ తెలిపారు. నిందితులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ అన్నారు.

అధునాతన హంగులతో డిగ్రీ కాలేజీ భవనం

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను సన్మానిస్తున్న ఉన్నత విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్ తదితరులు

సికింద్రాబాద్, నవంబర్ 9 ప్రభాతవార్త : సీతాఫల్‌మండిలో దాదాపు రూ. 29.75 కోట్ల ఖర్చుతో నిర్మించనున్న ప్రభుత్వ స్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజీ భవన సముదాయాన్ని అధునాతన హంగులతో నిర్మించనున్నామని, ఓ మోడల్ విద్యా సంస్థగా నిలిచి పోనుందని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తెలిపారు. కొత్త భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో బుధవారం ఉన్నత విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్, ఇతర అధికారులతో సీతాఫల్‌మండిలోని తన క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ సమావేశం నిర్వహించారు. సుమారుగా ఒక ఎకరం స్థలంలో అధునాతన హంగులతో వివిధ సదుపాయాలతో విద్యాసంస్థ భవన సముదాయాన్ని నిర్మిస్తామని పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై అధికారుల చర్చలు జరిపారు. నిర్మాణం పనులు కొనసాగుతున్న దశలో స్కూల్, కాలేజీలను ఇతర ప్రాంగణాలకు తాత్కాలికంగా తరలించే ఏర్పాట్లపై పద్మారావుగౌడ్ అధికారులతో చర్చించారు. కాగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ క్యాంపుల్లో నివాసుల ఇబ్బందులపై పద్మారావుగౌడ్ ఈ సందర్భంగా నవీన్ మిట్టల్‌తో చర్చలు జరిపారు. పేద ప్రజల ప్రయోజనాలను పరిరక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నత విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్, విద్యాసంస్థల ఉపాధ్యాయులు, లెక్చరర్‌లు పద్మారావు గౌడ్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించిన ట్రాన్స్‌కో సిబ్బంది

అడ్డగుట్ట, నవంబర్ 9 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వెంకట్‌నగర్‌లో లోఓల్టేజీ, తుప్పు పట్టిన స్థంబాలను తొలగించాలని ట్రాన్స్‌కో అధికారులకు వెంకట్‌నగర్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి హంసరాజ్‌లు ఇచ్చిన ఫిర్యాదులు చేశారు. దీంతో బుధవారం ట్రాన్స్‌కో సిబ్బంది బస్తీలో పర్యటించి విద్యుత్ సమస్యలను పరిష్కరించడంతో బస్తీ ప్రజలు వారిని అభినందించారు.

అమ్మాయిలకు హాస్టల్ కేటాయించే వరకు ఉద్యమిస్తాం

నిజాం కళాశాల ప్రాంగణంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

సైఫాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త: నిజాం కళాశాల అండర్ గ్రాడ్యుయేషన్ అమ్మాయిలకు హాస్టల్ కేటాయింపు సమస్యపై రాష్ట్ర మంత్రి కెటిఆర్ స్పందించినప్పటికి కళాశాల ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బుధవారం విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో తిరిగి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ యూజి అమ్మాయిలకే హాస్టల్ కేటాయించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. గత వారంరోజులుగా హాస్టల్‌ను యుజి విద్యార్థులకే కేటాయించాలని శాంతియుతంగా పోరాటం చేస్తుంటే ప్రిన్సిపల్, ఓయూ విసి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమ సమస్యను అర్థం చేసుకున్న నిజాం కళాశాల పూర్వ విద్యార్థి మంత్రి కెటిఆర్ స్పందించి రాష్ట్రవిద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించమని ఆదేశించారని ఆ దేశాలను స్వాగతిస్తున్నామని చెప్పారు. హాస్టల్‌లో యుజి విద్యార్థులకే కేటాయిస్తూ లిఖితపూర్వకంగా హామీ ఇచ్చేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు హెచ్చరించారు. విద్యార్థుల ఉద్యమానికి పలువురు ప్రొఫెసర్లు, మేధావులు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాయి. ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటి కన్వీనర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల న్యాయమైన కోర్కెను వైస్-చాన్సలర్ తీర్చడానికి గల అభ్యంతరం ఏమటని ప్రశ్నించారు. మంత్రి కెటిఆర్ చెప్పిన తరువాత కూడా వైస్-చాన్సలర్ నాచ్చుడు దోరణి అవలంబించడం సమంజసం కాదన్నారు. తక్షణమే అమ్మాయిలకు హాస్టల్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఈ హాస్టల్ విషయంపై సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలియవచ్చింది.

గణేష్ దేవాలయం అభివృద్ధికి రూ.20 కోట్లు నిధులు మంజూరు: మంత్రి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను అభినందిస్తున్న సికింద్రాబాద్ గణేష్ దేవాలయం అభివృద్ధి కమిటీ

కంటోన్మెంట్, నవంబర్ 9 ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ గణేష్ దేవాలయం అభివృద్ధికి రూ. 20 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స, పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులతో మంత్రి తలసాని సమావేశమైయ్యారు. 20 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్ట బోయే అభివృద్ధి పనులకు సంబంధించిన నమునా మ్యాప్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ సకింద్రాబాద్ స్టేషన్ నుంచి గణేష్ దేవాలయం మీదుగా ప్రతి రోజు వేలాది మంది వచ్చి పోవడంతో పాటు అనేక మంది భక్తులు వస్తుంటారని, భక్తుల వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు సరైన ఏర్పాట్లు లేక పోవడంతో అటు భక్తులు, ఇటు ప్రయాణికులు ఇబ్బందుతు పడుతున్న నేపథ్యంలో ఆలయం పక్కన ఉన్న స్థలంలో పార్కింగ్ కోసం నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఆలయ భవనాన్ని మూడంతస్థులలో నిర్మించి కార్యాలయాలు, వంట శాల, భోజన శాల, ప్రసాదాల కౌంటర్, ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జయరాజ్, సభ్యులు సత్యనారాయణ, సాయి ప్రకాశ్, వజీర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన

వాహనాలు సీజ్

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేసిన గోషామహల్ ట్రాఫిక్ పోలీసులు

బేగంబజార్, నవంబర్ 9 ప్రభాతవార్త: ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లఘీంచిన వాహనాలను సీజ్ చేసినట్లు గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి తెలిపారు.ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌పరిధిలోని జియాగూడ 2జె బస్సుస్టాపు మొదలుకుని జియాగూడ కమేళా రహదారిపై ఇరువైపులా వాహనాదారులు ఇష్టానుసారంగా వాహనాలను నిలిపి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లఘీంచిన వాహనానలను సీజ్ చేశారు.సుమారు 23 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను ఉల్లఘీంచి ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేసినట్లు తెలిపారు. వారికి కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందన్నారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం : దానం నాగేందర్, పి. విజయారెడ్డి

ఖైరతాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త : చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం ఖైరతాబాద్ ప్రాంతంలోని రాజ్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వారు హాజరు అయ్యారు. ఉచితం కంటి వైద్య శిబిరాన్ని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది, ఎఎన్ఎం ఆశావర్కర్లు, నాయకులు, అభిమాన కార్యకర్తలు స్థానికంగా ప్రజలు, ప్రభుత్వశాఖలకు చెందిన వారు ప్రభృతులు ఉన్నారు. ప్రధానంగా కంటి వైద్య శిబిరంలో కంటిశుక్లాలు, కంటి చూపులు, గ్లాకోమ పరీక్షలు, కంటి రెటినా పరీక్ష, డయాబెటిస్ రొటినో పతి పరీక్షలు, తదితర వంటివి చేయడం జరిగింది. ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు అంతకుముందు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలు బస్తీల పెద్దలు, వివిధ సేవాసంస్థల వారు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కంటోన్మెంట్, నవంబర్ 9, ప్రభాతవార్త : ఆర్టీసి ఉద్యోగుల పిల్లలు చదువుతో పాటు క్రీడా రంగాలలో ప్రతిభకనబర్చాలని కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహాన్ సూచించారు. సి.ఎన్.టి డిపోలో ఏ.డి.సి.గా పనిచేస్తున్న పబ్బ శ్రీనివాస్ కూతురు పి.నిపునిత ఆబిడ్స్‌లోని రోజరి కార్మెట్ హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతుంది. ఇటీవల విజయ నగర్ కాలనీలోని జిహెచ్ఎంసి స్పోర్ట్స్‌కాంప్లెక్స్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో నిపునిత ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినందుకు బుధవారం కంటోన్మెంట్ డిఎం రాంమోహాన్, అసిస్టెంట్ మేనేజర్ సుఖేందర్ రెడ్డి, ఏడిసి శ్రీనివాస్, నిపునితను అభినందించారు.

ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు కృషి

కంటోన్మెంట్, నవంబర్ 9, ప్రభాతవార్త : విద్యుత్ తీగలకు ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు తన వంతు కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. బుధవారం పవన్ విహార్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విద్యుత్ సమస్యపై కాలనీ వాసులు ఎదు ర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా, విద్యుత్ సరఫరాలో అంతరం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని జంపన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ చౌదరి రావు, ఉపాధ్యక్షులు ఆర్.కె.తివారి తదితరులు పాల్గొన్నారు.

తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని జంపన ప్రతాప్ దృష్టికి తెస్తున్న కాలనీ వాసులు

పది లక్షలతో నూతన డ్రైనేజీ లైన్ పనులు ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త : నల్లకుంట డివిజన్‌లోని సత్యానగర్‌లో పది లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీలైన్ పనులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ అమృతతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన సత్యానగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీ పారిశుద్ధ్య సరిగా లేదని, దోమల బాధ ఎక్కువైందని, కాలనీలో ప్రహరి గోడ నిర్మించాలని, రాత్రి పూట పోలీస్ పెట్రోలింగ్ వాహనం తిరగడం లేదని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అన్ని సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మేడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న కాలేరు వెంకటేష్, అమృత

బ్రెయిన్‌లో ఫేస్‌మేకర్ సర్జరీపై సదస్సు

హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త : జన్యుపరంగా, వాతావరణ మార్పుల వల్ల ఇతర కారణాల వల్ల వణకడం, పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతున్న వారికి మెడలో అమర్చే బ్రెయిన్ ఫేస్‌మేకర్ సర్జరీలో సరికొత్త మార్పులు వచ్చాయని న్యూరాలజిస్ట్ డాక్టర్ రుక్మిణి అన్నారు. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ అన్ డిబిఎస్ (డీప్ బ్రెయిన్ స్టిమిలేషన్' అనే అంశంపై బంజారాహిల్స్‌లోనిసిటి న్యూరోసెంటర్‌లో ఒక్కరోజు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జర్మనీ, ఫ్రాన్స్ దేశాల్లో డిబిఎస్‌లో వచ్చిన నూతన సాంకేతికతతో వేలాది సర్చరీలల్లో విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ స్టీఫెన్ చాబెర్టస్, డాక్టర్ జేమ్స్ వోక్‌మెన్‌తోపాటు వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బ్రెయిన్‌లో డిబిఎస్ విధానంలో పాతపద్ధతిలోనే ఫేస్‌మేకర్ అమర్చే వారని ఈపద్ధతిలో 60శాతం వరకు మాత్రమే సక్సెస్‌రేట్ ఉండటంతో రోగికి సైడ్ ఎఫెక్ట్స్‌కూడా ఉండేవన్నారు. కానీ ఇప్పుడు ఈ విధానంతో డైరెక్షనల్ లీడ్స్‌ను టెక్నాలజీ ఆధారంగా రోగికి అవసరమైన విధంగా మెదడులోఫేస్‌మేకర్‌ను అమర్చుకునే వెలుసుబాటు వచినచందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద సంబురాలు

గన్‌ఫౌండ్రి, నవంబర్ 9, ప్రభాతవార్త : గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్‌పై పిడియాక్టు రద్దు చేసి,బెయిల్ మంజూరు చేయడంపట్ల గోషామహల్ నియోజకవర్గం బిజెపి నాయకులు,కార్యకర్తలు,గోల్కొండ జిల్లా బిజెపి నాయకులు టపాసులు కాల్చి మిఠాయిలను పంచిపెట్టారు.బుధవారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్,బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ,అశ్విన్,కృష్ణ టపాసులు కాల్చి,మిఠాయి లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మజ్లీస్‌కు తలొగ్గి బలవంతంగా రాజాసింగ్‌పై పోలీసుల చేత పిడియాక్టు కేసు నమోదు చేయించినట్లు దుయ్యబట్టారు. న్యాయస్థానం పిడియాక్టును రద్దు చేసి బెయిల్ ఇవ్వడంపట్ల ధర్మం గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

ఉస్మాన్‌షాహి వద్ద : ఉస్మాన్‌షాహి వద్ద బిజెపి నాయకులు బోయిని వెంకటేష్‌యాదవ్, ఎన్.ఆర్. లక్ష్మన్‌రావుగుప్త, అరుణ్‌సింగ్, శక్తిసింగ్ తదితరులు రాజాసింగ్ బెయిల్ రావడపట్ల సంతోషంతో టపాసులు పేల్చి,మిఠాయిల ను పంచిపెట్టారు.

మిఠాయి పంపిణి చేస్తున్న బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ, పాండుయాదవ్‌లు

ఉస్మాన్‌షాహి వద్ద బిజెపి నాయకుల సబరం దృశ్యం

పార్టీ కోసం కష్టపడేవారికి తగిన గుర్తింపు : మంత్రి కేటీఆర్

సికింద్రాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త : టీఆర్ఎస్ పార్టీలో పని చేసేవారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మునుగోడులో జరిగిన ఎన్నికల సందర్భంగా గ్రేటర్ హైద్రాబాద్ యువజన విభాగం నుంచి ఆలకుంట హరి ఇతర నాయకులు, కార్యాకర్తలు టీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కేటీఆర్ వీరిని అభినందించి కష్టపడే వారికి తగిన ప్రాధాన్యాత కల్పిస్తామని తెలిపినట్లు ఆలకుంట హరి తెలిపారు. ఈ కార్యాక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి, గండికోట కళ్యాణ్‌కుమార్, రాజుగుప్త, పురుగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఆలకుంట హరి తదితరులు

కంటోన్మెంట్ బోర్డుపై ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతుంది : రామక్రిష్ణ

కంటోన్మెంట్, నవంబర్ 9, ప్రభాతవార్త : కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతుందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె. రామక్రిష్ణ ఆరోపించారు. బిజెపి బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం 3వ వార్డులోని కార్గాన గణేష్ టెంపుల్ గల్లీ, చర్చి గల్లీ, తమిళ్ బస్తీ, కింద బస్తీ పరిసర ప్రాంతాల్లో ఆర్.కె.పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీలో స్థానికులు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. పెండింగ్ సమస్యలను దశాల వారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి టీ.ఎన్.శ్రీనివాస్, బి. ఎన్.శ్రీనివాస్, బిజెపి నాయకులు దీపక్, విజయ లక్ష్మి, అజిత్, ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.

3వ వార్డులో పర్యటిస్తున్న రామక్రిష్ణ

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం - ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, నవంబర్ 9, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలు దేశానికే ఆదర్శమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గం, భోలక్‌పూ ర్‌లోని అంజుమన్ ఫంక్షన్‌హాల్ నందు 119 మంది లబ్దిదారులకు ఆయన రాంనగర్ కార్పోరేటర్ రవిచారి, భోలక్‌పూర్ కార్పోరేటర్ గౌసుద్దీన్ లతో కలిసి షాదీ ముబారక్ చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు పేదింటి బిడ్డలకు వరమని అన్నారు. పేదల కష్టం తెలిసిన మన ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు పేదలకోసం ప్రవేశపెట్టి, అమలుచేస్తున్నారని గుర్తుచేశారు. భోలక్‌పూర్‌లో రోడ్ల పరిస్థితి బాగోలేదని, ఒక నెలరోజులలోగా నూతన రోడ్ల నిర్మాణం చేపడతామని హామీఇచ్చారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అనేక చోట్ల డ్రైనేజి, మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు నూతన పైప్‌లైనన నిర్మాణం చేశామని తెలిపారు. భోలక్‌పూర్‌లోని ప్రజలందరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డిప్యూటి తహసీల్దార్ చందన, తెరాస నేతలు ముఠా జైసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, షరీఫుద్దీన్, వై.శ్రీనివాస్, రావులపాటి మోజెస్, మహ్మద్ అలీ, భాజపా నేతలు గడ్డం నవీన్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

వైద్యరంగానికి సిఎం కెసిఆర్ అధిక ప్రాధ్యానత

అఫ్జల్‌గంజ్, నవంబర్ 9, ప్రభాతవార్త : వైద్యరంగానికి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అధిక ప్రాధ్యానత ఇస్తున్నట్లు టిఎస్ఎంఐడిసి చైర్మన్ ఏర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ నాగేందర్, వైద్యాధికారులతో కలిసి ఉస్మానియా ఆసుపత్రి ఓపి విభాగంతోపాటు, మెడికల్ స్టోర్స్‌ను తనిఖీలు చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావులు వైద్యరంగానికి నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్స్‌తోపాటు మందులను అందుబాటులో ఉండేవిధంగా చూస్తున్నట్లు తెలిపారు.

జల వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి - మహాలక్ష్మీరామన్‌గౌడ్ సూచన

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త : ప్రకృతి ప్రసాదించిన జలవనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, వృదా చేయరాదని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ సూచించారు. డివిజన్‌లోని అవంతినగర్‌లో మంచినీటి పైప్‌లైన్ లీక్ కావడంతో జలమండ లి సి బ్బంతితో ఆమె తనిఖి చేయించిన సందర్భంగా మాట్లాడారు. మనం మంచినీటి వృదా చేస్తే భావి తరాలకు అన్యాయం చేసినవారమవుతామని చెప్పారు. ఎవరైనసరే నీటిని వృదా చేయకుండా వాడుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె రెండు చోట్ల నీరు లీకేజిని గుర్తించి వెంటనే మరమ్మత్తు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర కార్యవర్గ సభ్యులు మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్‌ను తనిఖీ చేస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్

ప్రధానమంత్రి మోదీ ఘనస్వాగతం పలకడానికి భారీ ఏర్పాట్లు - గౌతమ్‌రావు

హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్రమోదీ రామగుండం వస్తున్న సందర్భంగా బేగంఎపే ట విమానాశ్రయం లో ఘనంగా స్వాగతం పలకాలని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. బిజెపి నగర కార్యాలయంలో బుధవారం నిర్వహించి న బిజెపి అంబర్‌పేట నియోజకవర్గం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ వనం రమేశ్, జిల్లా ఇంచార్జ్ గోలి మధుసూదన్‌రెడ్డి, గద్వాల్ జిల్లా ఇంచార్జ్ వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, కార్పొరేటర్లు వై.అమృత, ఉమా రమేశ్‌యాదవ్, అజయ్, రమేశ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ వనం రమేశ్ తదితరులు పాల్గొన్నారు. మొదటి నుంచి కూడా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి ఉందని, దీనిని మరోసారి నిరూపించడం కోసం మోదీ తెలంగాణకు వస్తున్నారని వివరించారు. రాష్ట్రానికి వస్తున్న ప్రధానీ మోదీ వస్తున్న సందర్భంగా అధికసంఖ్యలో కార్యకర్తలు, నేతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ క్రమంలోనే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ప్రసంగిస్తున్న బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

శంకర్‌పల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త : శంకర్‌పల్లి మున్సిపాలిటీ టీఆర్ఎస్ యువనాయకులు సిద్దిక్ కుమారుడి జన్మదిన వేడుకలు రైల్వేస్టేషన్ రోడ్డులో గల దర్గాలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి శంకర్‌పల్లి సొసైటి చైర్మెన్ బద్ధం శశిదర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గండిచెర్ల గోవర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్‌కన్నా, మాజీ ఎంపీపీ నర్సింలు, ఎండీ గౌస్ తదితరులు ఉన్నారు.

కొంతం దీపికను సన్మానిస్తున్న మహిళలు

మహిళలు వివిధ వృత్తులలో ప్రతిభ కనబర్చాలి - కొంతం దీపిక

కంటోన్మెంట్, నవంబర్ 9, ప్రభాతవార్త : మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వివిధ వివిధ వృత్తులలో శిక్షణ పొంది మరి కొందరికి ఉపాధి కల్పించే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. మారేడ్‌పల్లిలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న మహిళల సంక్షేమం కోసం ఆమె సొంత నిధులతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందిన మహిళలు ఆమెను అభినందించారు. శిక్షణ పొందుతున్న మహిళల నుంచి ఎలాంటి రుసుము తీసుకోకుండా ఉచింతంగా శిక్షణ అందిస్తున్నామన్నారు.

'మానవీయ ఉద్యమకారిణి' పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, నవంబరు 9, ప్రభాతవార్త : అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) సీనియర్‌నాయకురాలు అల్లూరి మన్మోహిని(అమ్మాజి) రచించిన 'మానవీయ ఉద్యమకారి ణి' పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం బాగ్‌లింగంపల్లిలోని వీరనారి ఐలమ్మ భవన్‌లో జరిగింది. ఈ పుస్తకం రావడానికి కృషి చేసిన ఉదయలక్ష్మిలను అభినందించారు. ఈ పుస్తకాన్ని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.అరుణజ్యోతి, మల్లులక్ష్మి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకులు పి.జ్యోతి, బి.హైమావతి, డి.ఇందిరా, బి.సరళ,భారతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

'మానవీయ ఉద్యమకారిణి' పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

పూజలు చేసిన కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

రాజాసింగ్‌ను విడుదల చేయాలని పూజలు

బేగంబజార్, నవంబర్ 9. ప్రభాతవార్త : గోషామహల్ నియోజకవర్గం బిజెపిశాసనసభ్యులు టి.రాజాసింగ్‌పై పెట్టిన పిడియాక్టు రద్దు చేసి బెయిల్ ఇవ్వాలని కోరుతూ జాంబాగ్ డివిజన్ బిజెపికార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ కోరారు. కలకత్తాలోని చారిత్రాత్మకమైన కాలికాట్ కాళీమందిర్ బ్రహ్మన్ సంఘటన్ కమిటి ఆద్వర్యంలో కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ బెయిల్ ఇవ్వాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

రాజాసింగ్ విడుదలతో ముషీరాబాద్‌లో సంబురాలు

ధర్నాచౌక్, నవంబర్ 9, ప్రభాతవార్త : గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయటంతో ముషీరాబాద్‌లోని బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. బుధవారం రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ తీసివేసి, కొ న్ని షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసినదే. రాజాసింగ్ విడుదల అవుతున్నాడనే వార్త బయటకు రావటంతోనే ముషీరాబాద్ నియోజకవర్గంలోని బీజేపీ, బీజేవైఎం నాయకులు రాంనగర్ చౌరస్తావద్ద టపాసులు వెలిగించి, మిఠాయిలు పంచిపెట్టారు. బీజేవైఎం నాయకులు గడ్డం నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ.రాకేష్, సురేష్, ఎం.రాకేష్, నవీన్, రాజ్‌కిరణ్, సందీప్, మహేష్, వినీత్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్ నియోజకవర్గం ఓటర్ జాబితా విడుదల

అవగాహన కల్పిస్తున్న ఎన్నికల అధికారులు

సికింద్రాబాద్, నవంవర్ 9, ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ముసా యిదా ఓటరు జాబితా లిస్ట్ ప్రచురించారు. దీనికి సంబందించి ఫాం 5 నోటీసును ఈఆర్ఓ 70 సికింద్రా బాద్, డిప్యూటీ కమిషనర్ దశరథ్ జీహె చ్ఎం సీ సికింద్రాబాద్ సర్కిల్ కార్యాలయంలో నోటీసు బోర్డులో ఏర్పా టు చేశారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2లక్షల 44వేల 147 మంది ఉండగా ఇందులో పురుష ఓటర్లు 1లక్షా 23వేల 421మంది, మహిళా ఓటర్లు 1లక్షా 20వేల 707ఉన్నారు. ఇతరులు 19 మంది ఉన్నట్లు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా డీఎంసీ దశరథ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నది, లేనిది సరిచూసుకోవాలని కోరారు.

కాలేజీలలో విద్యార్థులకు అవగాహన : నోడల్ అధికారి శ్రీనాథ్ ఆధ్వర్యంలో డివిజన్‌ల వారీగా ఓటరు అవగాహన కార్యాక్రమాలు నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును ఎలా నమోదు చేసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమంలో ఎఎమ్‌సీ అజయ్, ఎన్నికల విభాగం ఇంచార్జి కే. భుజేందర్‌బాబు, సీఓలు ప్రేమ్‌చంద్, ఉమ, వరుణదేవి, లక్ష్మీ, శ్రవణి తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

చిక్కడపల్లి, నవంబరు 9, ప్రభాతవార్త : చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తికమాస పవిత్రోత్సవాలను పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణస్వామి వ్రతమహోత్సవాలను నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, ఏకాదశరుద్రాషేకాలు నిర్వహించిన అనంతరం కార్తీక సోమవారం సందర్భంగా ఆకాశదీపోత్సవం, ప్రదోషకాలపూజ కార్యక్రమాలను నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయం అర్చకులు కె.కృష్ణమూర్తి, బుగ్గా లక్ష్మీపతిశర్మ, కందాళ వేంకటాద్రి, ఆచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో ఆలయం పునర్‌నిర్మాణ కమటీ చైర్మన్ మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పునర్నిర్మాణమే ఏబీవీపీ ముఖ్యలక్ష్యం

షాబాద్ : జాతీయ పునర్మిర్మాణమే ఏబీవీపీ లక్ష్యమని ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ విభాగ్‌లోని షాబాద్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం శ్రీశిశుమందిర్ పాఠశాలలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ మాట్లాడుతూ.... ఏబీవీపీ ప్రపంచంలోనే పెద్ద విద్యార్థి పరిషత్ అని విద్యారంగ సమస్యలపై నిరంతరం కృషి చేస్తుందని సమాజంలో జరిగే అన్యాయాలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అలాగే సమాజానికి ఆపద వస్తే విద్యార్థులుగా తమవంతు సాయం చేస్తుందన్నారు. నూతన కార్యవర్గం కూడా అ విధంగా ముందుకు రావాలని తెలిపారు. జాతీయ పునర్మిర్మాణం ఏబీవీపీ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.

మోదీజీ ..ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఏవీ ..? - టిఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త : కేంద్రప్రభుత్వం ప్రతిసంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి విద్యార్థులు, నిరుద్యోగులను మోసం చేస్తుందని టిఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లుశ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ఏ ఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఓయూ జేఏసీ చైర్మన్ ఎల్చల దత్తాత్రేయ, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకట్, టిజివిపి అధ్యక్షులు నక్క శ్రీశైలంతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు గత 8ఏళ్లలో పరిశోధనలకు ఇచ్చి ఫెల్లోసిప్‌లపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి కూడా కేటాయించకుండా అన్యాయం చేసిన మోదీకి తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. విద్యావ్యవస్థలను భ్రష్టు పట్టించి స్వామీజీలను సన్యాసులను ప్రోత్సహించడం సరైన పద్ధతి కాదని ఇలాంటి కాజకీయం చేయడం సమజసం కాదని హెచ్చరించారు. అలాగే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటులో కూడా తీవ్ర అన్యాయం జరిగిందని మరో హైదరాబాద్‌ను సృష్టించే శక్తి ఉన్న ఐటిఐఆర్ ప్రాజెక్టు రద్దు చేస

సనత్‌నగర్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి తలసాని

బ్రాహ్మణవాడీలో 52లక్షల విడిసిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట నవంబరు 9, ప్రభాతవార్త : అభివృద్ధిలో సనత్‌నగర్ నియోజక వర్గాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట, బేగంపేట డివిజన్లలో కోటి రూపాయలకు పైగా విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముందుగా రాంగోపాల్‌పేట డివిజన్‌లోని మంజే ధియేటర్ సమీపంలో 16.80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న విడిసిసి రోడ్డు నిర్మాణ పనులను, గుజరాతి స్కూలు వద్ద 33లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న విడిసిసి రోడ్డు నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం బేగంపేట డివిజన్‌లోని బ్రాహ్మణవాడీలో 52లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న విడిసిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించరు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో దీర్ఘకాలికంగా ఉన్న అనేక ప్రజా సమస్యలను కోట్లాది రూపాయల వ్యయంతో పరిష్కరించినట్లు ఆయన తెలియజేసారు. ప్రధానంగా డ్రైనేజి, వాటర్ పైప్‌లైన్ల ఏర్పాటు, రహదారుల అభివృద్ధి వంటి పనులు అనేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్‌వర్క్స్ జీఎం రమణారెడ్డి, కార్పోరేటర్లు మహేశ్వరి, సుచిత్రా, మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణాగౌడ్, ఉప్పల తరుణి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

బిసిఐక్య వేదిక నగర అధ్యక్షురాలిగా వాణిరెడ్డి నియామాకం

వాణిరెడ్డికి నియామకపత్రాన్ని అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త:గ్రేటర్ హైదరాబాద్ ఇబిసి ఐక్యవేదిక అధ్యక్షురాలిగా కోటగిరి వాణిరెడ్డి నియమితులైనారు. ఈ మేరకు బుధవారం నాడిక్కడ ఆమెకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి నాయకులు బిసిల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేయా లని పిలుపునిచ్చారు. చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు సాదించేంతవరకు విశ్రమించేది లేదని, మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్య వేదదిక అధ్యక్షుడు జి.అనంతయ్య మాట్లాడుతూ బిసి ఐక్యత కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వాణిరెడ్డి మాట్లాడుతూ బిసి ఐక్యవేదికను మరింతగా పిటిష్టం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, సి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా నిలుస్తా

సమావేశంలో సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

పేట్‌బషీరాబాద్, నవంబర్ 9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్‌మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికులు బుధవారం పేట్‌బషీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో కెపి వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా సూపర్‌మాక్స్ కంపెనీ కార్మికులు మాట్లాడుతూ కంపెనీలో సుమారు వెయ్యి మంది కార్మికులు పని చేస్తున్నామని, గత 16 నెలలుగా యాజమాన్యం జీతాలు సమయానికి ఇవ్వడంలేదని, 6నెలల నుంచి సగం జీతం మాత్రమే ఇస్తుందని, కానీ 3నెలల నుంచి అసలు జీతం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వివేకానంద్ కార్మికులకు అండగా నిలుస్తానని, న్యాయబద్ధంగా చెల్లించాల్సిన జీతాలు, బకాయిలు కంపెనీ యాజమాన్యం కార్మికులకు ఇచ్చే వరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్యను కార్మికశాఖా మంత్రి మల్లారెడ్డి, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్ళి కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.ఎస్, సీఐటీయూ, టీఆర్ఎస్‌కేవీ కార్మిక యూనియన్లు, కార్మికులు పాల్గొన్నారు.

అర్హులందరికి కల్యాణలక్ష్మీ

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే

అల్వాల్, నవంబరు 9 ప్రభాతవార్త: అర్హులైన లబ్ధిదారులు అందరికి కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. బుధవారం అల్వాల్ మచ్చ బొల్లారం వెంకటాపురం డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. పేదింటి వర్గాలకు పథకం ఎంతో తోడుగా నిలుస్తోందని మైనంపల్లి తెలిపారు. ఆడబిడ్డ వివాహ అవసరాలు కోసం కళ్యాణలక్ష్మీ ఉపయోగపడు తుందని వివరించారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని 30 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిత అనీల్ కిషోర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి ఇతర నేతలు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ పర్యటనను వ్యతిరేకించాలి

సైఫాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త: రాష్ట్ర విభజన హామీలను నేరవేర్చకుండా తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీ పర్యటనను ప్రజలు వ్యతిరేకించాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్రం విడిపోయి 8 సంవత్సరాలు దాటిందని, ఇంతవరకు విభజన హామీలను అమలు చేయకుండా పేరుకు మాత్రమే సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నదని ఆయన ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నదని, అన్ని సంస్థలను కార్పోరేట్, ప్రైవేటు సంస్థలకు అప్పగించి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నదని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. మోదీ గో బ్యాక్ అంటూ ప్రజలు నినదించాలని కోరారు.

డెయిరీ డెవలప్ మెంట్ ఫెడరేషన్ చైర్మన్‌గా సోమ భరత్ కుమార్ నేడు పదవీ భాధ్యతలు

తార్నాక, నవంబర్ 9 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్ మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ (విజయడెయిరీ) చైర్మన్‌గా సోమ భరత్‌కుమార్ గురువారం పదవిభాద్యతలు స్వీకరించకున్నారు. ఈ మేరకు లాలాపేట్‌లోని విజయ డెయిరీ ప్రధాన కార్యాలయం విజయభవన్ ఎదుట ఘనంగా అధికారులు ఏరాట్లు చేస్తున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు నేడు శంకుస్థాపన

చిక్కడపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌తో కలిసి గురువారం ఉదయం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభిస్తారని టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ వెల్లడించారు. చిన్నాబజార్ నుంచి ఆంధ్రాకేఫ్ చౌరస్తా వరకు వీడీసీసీ రోడ్డు నిర్మాణపనులను ప్రారంభిస్తారని వివరించారు.

ఈనెల 12,13న మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సిఐటియూ మూడవ మహాసభలు

పోస్టర్లతో సీఐటీయూ నాయకులు

నిజాంపేట్, నవంబర్ 9 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి పారిశ్రామిక ప్రాంత కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బాచుపల్లి వోల్వో సెంటర్ వద్ద వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సీఐటీయూ సంస్థ కార్మికుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్నదని, ఈనెల 12,13 తేదీన జిల్లా మూడవ మహాసభలను ఐడీఏ జీడిమెట్ల ఎం.జె ఫంక్షన్‌హాల్ షాపూర్‌నగర్‌లో భారీ ఎత్తున నిర్వహించబోతున్నామన్నారు. ఈ సభలకు మండలం లో ఉన్న మేధావులు, ఉద్యోగులు, అన్ని కార్మిక సంఘాల యూని యన్లు, కార్మికులు, ప్రజలు హాజరుకావాలని బాచుపల్లి ప్రాంత కార్మిక కమిటీ కోరుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు కార్మికులు, ప్రజలను చైతన్యం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఈసీఐఎల్,హెచ్ఏఎల్, బిఈఎల్ లాంటి సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మకూడదని సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతం రోజుకు రూ.178 ఉండాలని పార్లమెంట్ సాక్షిగా నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పెట్రోల్,డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు పెంచి ప్రజలపై మోయలేని భారాలను వేసిందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ప్రవీణ్‌కుమార్, కుర్మయ్య, బసవరాజు,రమేష్, విజయ్‌కుమార్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, నవంబర్ 9 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. తార్నాక డివిజన్‌లో సుమారు 31 మందికి శాదిముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార మంజూరైన చెక్కులను లబ్దిదారుల ఇండ్ల వద్దకే డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యకలాపాల అమలులో దళారీల ప్రమేయం నివారించేందుకు తామే స్వయంగా ఇంటింటికి తిరుగుతూ అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి,టీటీయూసీ రాష్ట్ర అద్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, తెరాస నాయకులు రామేశ్వర్‌గౌడ్, సునిల్ ముదిరాజ్, వంజరి వెంకటేష్, హన్మంత్ యాదవ్, నాగు, మల్లికార్జున్, బందెల స్వామి, మల్కరి పద్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

గవర్నర్ రాద్దాంతం విడ్డూరంగా ఉంది

ఒయూ ఇంచార్జీ కొంపెల్లి నరేష్

ఒయూలో మాట్లాడుతున్న కొంపెల్లి నరేష్

తార్నాక, నవంబర్ 9 ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీలో యూనివర్సిటీ నియామకాల బిల్లును ఆమోదించినా గవర్నర్, బిజేపీ నేతలు రాద్దాంతం చేయడం విడ్డూరంగా ఉందని టీఆర్ఎస్వీ ఒయూ ఇంచార్జీ కొంపెల్లి నరేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒయూలో మాట్లాడుతూ ప్రభుత్వం ఆమోదించి గవర్నర్‌కు పంపి రోజులు గడుస్తున్నా వారు పట్టించుకోక ప్రభుత్వం బురదజల్లడం ధారుణం అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా వారు చేస్తున్నారని ఏద్వేవ చేశారు. ఇది యావత్ తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. ఈ బిల్లును తక్షణమే ఆమోదించాలని లేకుంటే 12న రాష్ట్రానికి రానున్న ప్రధానిని అడ్డుకుంటామని హెచ్చరించారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాజభవన్‌ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండా గణేష్, ప్రసన్న, చారి, ప్రదీప్,సతీష్, వెంకట్ పాల్గొన్నారు.

'పార్లమెంట్ మార్చ్'ను విజయవంతం చేయాలి

సైఫాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త: ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉపాధి కల్పన కోసం నిరుద్యోగ యువత సంఘటితంగా ఉద్యమించాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధరేంద్ర పిలుపునిచ్చారు. ఎఐవై ఎఫ్, ఎఐఎస్ఎఫ్ జాతీయ సమితిల సంయుక్త ఆధ్వర్యం లో ఈ నెల 25వ తేదీన చలో ఢిల్లీ పేరిట నిర్వహించతలపెట్టిన 'పార్లమెంట్ మార్చ్' వాల్‌పోస్టర్‌ను బుధవారం సత్యనారాయణరెడ్డి భవన్ లో ఆయన అవిష్కరించి మాట్లాడారు. దేశాభివృద్ధికి కారణం యువతేనని కాని ఆ యువతకు ఉపాధి కల్పించడంలో పాలకులు విఫలం చెందారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తున్నదని, తెగనమ్ముతున్నదని దీంతో లక్షలాది యువతకు ఉద్యోగాలు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆరోపిం చారు. విద్య, ఉపాధి హక్కుల సాధన కోసం జరిగే చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పేద ప్రజలకు సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం: గౌతంరావు

పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మెహిదీపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త : పేద ప్రజలకు సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం కలుగుతుందని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు అన్నారు. డిఎమ్ఎల్ ఫౌండేషన్, గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ ఆధ్వర్యంలో దేవర భవాణి 30వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఎస్‌బిఐ కమ్యూనిటీ హాల్‌లో పేద ప్రజలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ...వివిధ రంగాలలో స్థిరపడిన వారితో పాటు సమాజ శ్రేయస్సును కోరే ప్రతి ఒక్కరు పేద ప్రజలకు సహాయం చేయడంలో ముందుండాలని కోరారు.

సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతా - కార్పొరేటర్ దేవర కరుణాకర్.

గుడిమల్కాపూర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతానని స్థానిక కార్పొరేటర్ దేవర కరుణాకర్ అన్నారు. డివిజన్ పరిధిలోని జీవన్ కళ్యాణ్ నగర్‌లో నెలకొంటున్న తాగునీటి సమస్యల పరిష్కారం కోసం నూతనంగా పైప్‌లైన్‌ను వేయడం జరుగుతుందని తెలిపారు. బుధవారం పైప్ లైన్ పనుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించి మాట్లాడారు. ప్రజా సమస్య ల పరిష్కారం కోసం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దేవర కుటుంబ సభ్యులు దేవర రాజేశ్వర్‌రావు, దేవర శ్రీనివాస్, విద్యా సాగర్, రాజు, శేఖర్, శశికాంత్, శ్రీనివాస్ బీజేపీ నాయకులు గంగాదర్, సుధాకర్‌యాదవ్, రమేష్, రవి అనీల్ కుమార్, ముఖేష్, శ్రీకాంత్, రాధాకిషన్, అనీల్, కిశోర్‌యాదవ్, బాల్‌రాజ్‌లు ఉన్నారు.

ప్రధాని పర్యటనను అడ్డుకుంటామంటే చూస్తూ ఊరుకోం

ఒయూ విద్యార్థి జేఏసీ, నిరుద్యోగ జేఏసీ

సమావేశంలో మాట్లాడుతున్న దరువు ఎల్లన్న, పుల్లారావుయాదవ్, సంతోష్ ముదిరాజ్

హైదరాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త: ఈనెల 12న తెలంగాణలోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వస్తున్న ప్రధాని మోదీ పర్యటనను స్వాగతిస్తున్నామని.. అయితే ఆయన కార్యక్రమాన్ని అడ్డుకుంటామని చెప్తున్న టిఆర్ఎస్ నేతల కుయుక్తులకు భయపడేది లేదని ఒయూ జేఏసీ, నిరుద్యోగ జేఏసీ తెలిపింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నేషనల్ సెన్సార్ బోర్డు మెంబర్ దరువు ఎల్లన్న, ఒయూ విద్యార్థి జేఏసీ నేతలు డా.పుల్లారావు యాదవ్, సంతోష్ ముదిరాజ్, మేడి రమణ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటనను అడ్డుకోవాలని చూస్తే సహించబోమన్నారు. రాష్ట్రంలో ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ వంటి యూనివర్సిటీలను కావాలనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడం లేదన్నారు. యూనివర్సిటిల్లో కనీస వసతులైన బాత్రూమ్‌లు కూడా లేవన్న సంగతి టిఆర్ఎస్ నేతలకు తెలుసా అని ప్రశ్నించారు. అలాగే యూనివర్సిటీల్లో స్థితిగతులపై సిఎం కెసిఆర్ కనీసం రివ్యూమీటింగ్ కూడా పెట్టలేదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో డా.సంతోష్, మేడిరమణ, సురేష్ యాదవ్, విజయ్, అంజనేయులు, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ రూ.3కోట్ల 91.లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో రూ.3.కోట్ల 91.లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 9 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో బుధవారం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ రూ.3.కోట్ల 91.లక్షలతో చేపట్టిన వివిధ పనులను ప్రారంభించారు. కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్లతో కలిసి ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేసి, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్య ల పరిష్కారానికి అహర్నిషలు కష్టపడుతున్నామన్నారు. ఎన్నికలవేళ ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపిస్తున్నామని వివరించారు. సీఎం కేసీఆర్ నిత్యం ప్రజల మధ్యనే ఉండాలని, ప్రజల ఇబ్బందులు తెలుసుకొని పరిష్క రించాలని మమ్ములను ఆదేశించారని తెలిపారు. ప్రజల మధ్యన ఉండే వారినే ప్రజలు ఎన్నికల వేళ ఆశీర్వదిస్తారని, టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులంతా ప్రజల కోసం అధిక సమయంను కేటాయించాలని ప్రకాశ్‌గౌడ్ ఆదేశించారు. కార్పోరేటర్లు, అధికారులంతా కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం వలన బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ వేగంగా అభివృద్ధి చెందుతుంద న్నారు. రాజధాని నగరానికి ఢీటుగా ఇక్కడ అభివృ ద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఇ యాదయ్య, సహకార సంఘం అధ్యక్షులు రాందాస్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు తలారి చంద్రశేఖర్, పద్మావతి పాండు, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్, నాయకులు నాగరాజు, పాపయ్య యాదవ్, గోపాల్ ముదిరాజ్, శ్రీశైలంగౌడ్, సాయిబాబాగౌడ్, వెంకటేష్, సుమన్‌గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

VACANCY
Essjay Ericsson Pvt. Ltd.

Riggers
Salary: 15000-20000 PM
Qualification: 10th

Technicians
Salary: 15000-25000 PM
Qualification: ITI & 10th

Engineers
Salary: 20000-35000 PM
Qualification: Diploma, B.Tech

Experienced in Telecom Domain only

Contact: 8527700106, 73311006816, 9936005520
Please Send CV to latika.pandey.bo@essjayericsson.com

Direct Walk-In Interview
13th Nov to 14th Nov 2022
Time: 10:00 AM to 4:00 PM

Address: Ericsson India Pvt. Ltd. 11th Floor, Western Aqua, Hi-Tech City Whitefields, Kondapur, Hydrabad

తెలంగాణ ప్రభుత్వం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
GHMC

క్ర.సం.1, నిట్ నం.41/EE(EVDM)/GHMC/2022-23, తేది: 09.11.2022. GHMC ఫతుల్లాగూడ DRF శిక్షణా కేంద్రం వద్ద ప్రస్తుత స్ట్రక్చర్‌లకు మరమ్మతులు మరియు దక్షిణం వైపు-షెడ్ నిర్మాణం. (2వ పిలుపు) బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ/చివరి తేదీ, సమయం: ప్రారంభ తేది: 10.11.2022 మ.12.00 గం. నుండి. చివరి తేదీ, సమయం: 17.11.2022 మ.12.00 గం. అధికారి పేరు, చిరునామా, ఫోన్ నం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం (EVDM) GHMC, 6వ అంతస్తు, బుద్ధభవన్, హైదరాబాద్, ఫోన్ నం.040-29880769.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (EV&DM), GHMC
DIPR.No.8788-PP/CL/Advt/1/2022-23, తేది: 09.11.2022

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నెం.22/SE/(P-C,N&EZ)/GHMC/2022-23, తేది: 07.11.2022 పని పేరు: GHMC PDEZ, ఉప్పల్, ఉప్పల్ ఇంక్లస్ వద్ద వరంగల్ హైవేపై 6 లేన్ SRDP పై ఓవర్ చేయుటకు పిలాగా శ్రీనివాస థియేటర్ నుండి మున్సిం స్థలానం వరకు 600 ఎం.పీ. వరద నీటి కాలువను వేయుట, అంచనా మొత్తం/ECV: రూ.120.00 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీ మరియు సమయము: ప్రారంభ తేది: 10.11.2022 సా.4.00 గం.లు, బిడ్ల స్వీకరణకు చివరి తేదీ మరియు సమయము: 17.11.2022న సా.4.00 గం.లు, అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నెం: సూపరింటెండింగ్ ఇంజనీరు, (ప్రాజెక్టులు, C,N&EZ), GHMC, 9989930408. మరిన్ని వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in ను చూడవచ్చును లేదా సూపరింటెండింగ్ ఇంజనీరు (P-C,N&EZ), GHMC వారి కార్యాలయాన్ని పని వేళలందు సంప్రదించవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, (ప్రాజెక్టులు-C,N&EZ), GHMC
DIPR.No.8785-PP/CL/Advt/1/2022-23, తేది: 09.11.2022

ముగిసిన 'హరికథా మహోత్సవాలు'

'విద్యార్థి హితబోధిని' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కె.వి.రమణాచారి, అయాచితం శ్రీధర్, ఆచార్య టి.కిషన్‌రావు

చిక్కడపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త: నల్లకుంటలోని శృంగేరి శంకర్‌మఠంలో శ్రీ పూర్ణయజ్ఞ కళాపీఠం, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ముట్నూరి యజ్ఞనారాయణశర్మ భాగవతార్ 113వ జయంతి సందర్భంగా జరుగుతున్న 'హరికథా మహో త్సవాలు' ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై అద్భుంగా హరికథాగానం చేసిన భాగవ తారిణి పద్మాలయ ఆచార్య(నాగర్‌కర్నూలు) లను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ ముట్నూరి యజ్ఞనారాయణశర్మ రచించిన 'విద్యార్థి హిత బోధిని' గ్రంథాన్ని తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్ లర్ ఆచార్య టి.కిషన్‌రావు ఆవిష్కరించారు. కార్యక్ర మానికి విశిష్ట అతిథులుగా తెలంగాణ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ కూడా పాల్గొని ప్రసంగించారు. భాగవతారిణి పద్మాలయ ఆచార్య 'శ్రీనివాస కల్యాణం' హరికథాగానం అద్భుతంగా సాగింది. వయోలిన్‌పై ఎం.శశిభూషణరావు, మృదంగంపై ఎం.మురళీకృష్ణ వాద్యసహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పూర్ణయజ్ఞ కళాపీఠం కార్యదర్శి మట్నూరి కామేశ్వరరావు, శంకర మఠం(నల్లకుంట) శాఖాధిపతి కె.కృష్ణారావు, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ స్థాపక కార్యదర్శి మద్దాలి రఘురామ్, సుబ్బారావు పాల్గొన్నారు.

అరుంధతినగర్ ఓపెన్‌నాలా ప్రగహరీగోడ నిర్మాణ పనుల పరిశీలన

చిక్కడపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్ బస్తీలోని ఓపెన్‌నాలా ప్రహరీగోడ నిర్మాణ పనులను వివిధ శాఖ అధికారులతో కలిసి బుధవారం ముషీరాబాద్ ఎమ

పేదింటి బిడ్డలకు కళ్యాణలక్ష్మి వరం : ఎమ్మెల్యే మైనంపల్లి

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బాధితులకు అందిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు..

నేరేడ్‌మెట్, నవంబర్ 9 ప్రభాతవార్త: పేదింటి ఆడబిడ్డలకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలు ఓ వరం లాంటివని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పేర్కొన్నారు. బుధవారం సఫిల్‌గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి, అల్వాల్‌కు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో నిరుపేదపేదింటి ఆడబిడ్డల కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, అల్వాల్ ఎమ్మార్వో రేణుక, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రాముయాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్‌కిశోర్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశరామ్‌రెడ్డి, జిఎన్‌వి సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, రాముయాదవ్, గుండా నిరంజన్, అమీనుద్దీన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని మౌలాలి హనుమాన్ నగర్‌లో రూ. 25లక్షలతో సీసీ రోడ్డు పనులను అధికారులు, కార్పొరేటర్, స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, డీఇ లౌక్య, మహేష్, ఏఈ శ్రీకాంత్, మదురిమ, డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, నాయకులు జిఎన్‌వి సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, రాముయాదవ్, బాబు, సంపత్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులు : ఎమ్మెల్యే బేతి

లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 9 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం సిఎం సహాయనిధి పథకం కింద మంజూరైన రూ.రెండున్నర లక్షల చెక్కులను హబ్సిగూడకు చెందిన జయదీప్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు తమ వంతు సహాయం చేస్తామన్నారు. పేదల కోసం పాటుపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు డా.బి.వి.చారి, కె.సోమిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శివ, కొంగల శ్రీధర్, సూరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైన డిగ్రీ కళాశాల విద్యార్థి

సుల్తాన్‌మహేష్‌ను అభినందిస్తున్న జ్యోత్స్నప్రభ, రాకేశ్‌భవాని

హయత్‌నగర్, నవంబరు 9 ప్రభాతవార్త : హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1 బాలుర విభాగానికి చెందిన విద్యార్థి వాలంటీర్ సుల్తాన్ మహేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.జ్యోత్స్నప్రభ తెలిపారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్యానాలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో ఈనెల 12 నుంచి 18 వరకు వారం రోజుల పాటు శిబిరరం కొనసాగుతుందని ఆమె వివరించారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన వాలంటీర్లు వివిధ అంశాలలో జాతీయ సమగ్రతను పెంపొందించేలా శిక్షణ పొందడమే కాకుండా భిన్న సంస్కృతులను తెలుసుకునే అవకాశం ఉంటుందని ఎన్.ఎస్.ఎస్ బాలువ విభాగం ప్రోగ్రాం అధికారి డా.చింతర రాకేశ్‌భవాని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మంత్రి కెటిఆర్‌ను కలిసిన సునరితారెడ్డి, అజిత్‌రెడ్డిలు

మలక్‌పేట, నవంబరు 9 ప్రభాతవార్త : టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మూసారాంబాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తీగల అజిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కెటిఆర్‌తో సునరితారెడ్డి, అజిత్‌రెడ్డిలు బేటీ అయి పలు అంశాలగురించి చర్చించారు. మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించడంపట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసేవారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : శ్రీలత శోభన్‌రెడ్డి

డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న కార్మికులు

తార్నాక, నవంబర్ 9 ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ శానిటేషన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ కార్మికులు వారి సమస్యలపై డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామి నిచ్చారు.

భగాయత్ కాలనీవాసులకు ఇంటి నెంబర్లు : కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్ భగాయత్ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్

ఉప్పల్, అక్టోబరు 9 ప్రభాతవార్త : రామంతాపూర్ భగాయత్ కాలనీవాసులకు కొత్త ఇంటి నెంబర్లు కేటాయిస్తున్నామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కుమార్, ఇతర రెవెన్యూ అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాలనీలో ఇండ్లను సర్వే చేయించి వారికి ఇంటి నెంబర్లు కేటాయిస్తున్నామన్నారు. కాలనీల వారిగా పర్యటించి ఇంటింటికి నెంబర్లు ఇస్తున్నామని, ప్రజలు దీనికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి నెంబర్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్రావ్, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ వర్తింపజేయాలి : బద్దూరి

మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, నవంబర్ 9 ప్రభాతవార్త : ఎస్సై, కానిస్టేబుల్ నోటిఫికేషన్ల నేపథ్యంలో ఈడబ్ల్యూఎస్ టెన్ పర్సెంట్ ఇంప్లిమెంట్ చేయాలని రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ప్రగతి భవన్‌లో ఎస్సై, కానిస్టేబుల్ విద్యార్థులతో కలిసి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.. అందుకు మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంగుల శ్రీలతరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రకరణ్‌రెడ్డి, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే ధ్యేయం : సైపుద్దీన్ షఫీ

బాక్స్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న సైపుద్దీన్ షఫీ

మలక్‌పేట, నవంబరు 9 ప్రభాతవార్త : ఓల్డ్ మలక్‌పేట డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎంఐఎం నాయకుడు సైపుద్దీన్ షఫీ పేర్కొన్నారు. డివిజన్‌లోని వాహెద్‌నగర్‌లో జరుగుతున్న బాక్స్ డ్రైనేజీ పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అదే విధంగా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధితఅధికారులకు సూచించారు. డివిజన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ ప్రదీప్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు కరవు భత్యం ప్రకటించండి : ఛైర్మన్ లక్ష్మయ్య

వనస్థలిపురం, నవంబరు 9 ప్రభాతవార్త : మునుగోడు ఉపఎన్నికలో విజయం సాధించిన తర్వాత పరిపాలనపై దృష్టి సారించిన సిఎం కెసిఆర్ నాయత్వంలో వయసు మీదపడి అనారోగ్యం బారిన పడుతున్న పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని పెన్షనర్ల జే.ఏ.సి. ఛైర్మన్ కె. లక్ష్మయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన కోర్‌కమిటి సమావేశంలో ప్రభుత్వం నుండి రావలసిన మూడు విడతల కరవు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని, ప్రతి పెన్షనర్‌కు మొదటి తారీఖుననే బ్యాంక్ ఖాతాలలో జమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని ప్రబుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో నగదు రహిత చికిత్స పెన్షనర్స్‌కి అందుబాటులో ఉంచాలని ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో కో-కన్వీనర్ సూర్యనారాయణ, పి.కృష్ణమూర్తి, ఏ.రాజేంద్రబాబు, భరతరెడ్డి, సుభాకరరావు, ఎస్.జ్ఞానేశ్వర్, బి.ఎన్.వి.వి.కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి: కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

ప్రబుత్వ కళాశాల వద్ద కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

ఎల్.బి.నగర్,నవంబర్ 9 ప్రభాతవార్త : ప్రబుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డివిజన్‌కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రబుత్వ కళాశాలలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థుల ఫిర్యాదు మేరకు బుధవారం కార్పొరేటర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల పరిస్థితి చాలా దయానియంగా ఉందన్నారు. కళాశాలలో కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి నియోజక వర్గంలో కళాశాల పరిస్థితి ఈ విధంగా ఉంటే ఎలా అని ఆమె ప్రశ్నించారు. కళాశాలలో మరుగుదొడ్లు, మంచినీరు సౌకర్యం లేకపోవడంతో బాలికల పరిస్థితి మరి దయనీయంగా తయారైందన్నారు. కళాశాలలో లెక్చరర్ల కొరత కూడా ఉందన్నారు. ప్రబుత్వ కళాశాల దుస్థితిని దృష్టిలో పెట్టుకొని కళాశాల మరమ్మత్తుల కోసం వెంటనే అవసరమైన నిధులు మంజూరు చేసి మౌలిక వసతులు కల్పించాలని మంత్రి సబితాఇంద్రారెడ్డికి లేఖ వ్రాశారు. ఈ కార్యక్రమంలో లావణ్య, సద్గుణచారి, ఎంఎంరావు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా ఆసరా ఫించన్లు : ఎమ్మెల్యే బలాల

ఆసరా ఫించన్ల కారులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, నవంబరు 9 ప్రభాతవార్త : వృద్ధులకు అండగా ఆసరా ఫించన్లు అండగా నిలుస్తాయని మలక్‌పేట నియోజక వర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అజంపుర డివిజన్ ఉస్మాన్‌పురా షేరియల్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సుమారు 300లమంది లబ్దిదారులకు అసరా ఫించన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఆసరా ఫించన్ కార్డులను అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రార్,అలీం తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల సమస్యలను పరిష్కరించిన కెసిఆర్, కెటిఆర్‌లకు రుణపడి ఉంటాం : ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్

రామ్మోహన్ దంపతులను సన్మానిస్తున్న కాలనీల ప్రతినిధులు

వనస్థలిపురం, నవంబరు 9 ప్రభాతవార్త : సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు రుణపడి ఉంటామని ఎల్‌బినగర్ టిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం కావడంతో డివిజన్ పరిధిలోని 9 కాలనీల జెఏసి ఆధ్వర్యంలో ఆయా కాలనీల ప్రతినిధులు రామ్మోహన్‌గౌడ్ నివాసానికి వెళ్లి దంపతులిద్దరినీ శాలువాకప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ జిఓ 118 విడుదలచేయడంతో రిజిస్ట్రేషన్ల సమస్యకు ఉపశమనం కలిగిందని సమస్య పరిష్కారమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీల ప్రతినిధులు దామోదర్‌రెడ్డి, పుల్లారెడ్డి, అమరేందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, పద్మారెడ్డి, కిషన్‌రావు, రఘుపతిరెడ్డి, మల్లేశం, రాముగౌడ్, నారాయణరెడ్డి, తిరుపతయ్య, రాజిరెడ్డి, సాయిబాబు, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరా అరికట్టేందుకు చర్యలు : చేతన

హబ్సిగూడ వాసవినగర్‌లో డ్రైనేజీ సమస్య పరిశీలిస్తున్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు

ఉప్పల్, అక్టోబరు 9 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్ వాసవినగర్, రాంరెడ్డినగర్‌లో మంచినీటి సమస్య, డ్రైనేజీ సమస్యపరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జలమండలి జిఎం జాన్‌షరీఫ్, ఎఇ రాజ్‌కుమార్,మున్సిపల్ డిఇ నాగమణి, ఎఇ సాయికిరణ్‌లతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఒపెన్ నాలాలు నిండిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఒపెన్ నాలాలు మూసి వేయవద్దని పేర్కొన్నారు. ఇళ్ల ముందు ఉన్న నాలాలు మూసీవేసినా ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాంరెడ్డినగర్‌లో నాలాలు శుభ్రం చేసే సమయంలో సిబ్బందికి సమస్యలు వస్తున్నాయన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులు భరించలేని పేదలను ఆదుకుంటున్నాం: మంత్రి సబితారెడ్డి

సిఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 9 ప్రభాతవార్త: వైద్య చికిత్స ఖర్చులు భరించలేని పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి ఆదుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నందిహిల్స్ కాలనీకి చెందిన పార్థసారథి అనే వ్యక్తికి మంజూరు చేయించిన రూ. 60 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందన్నారు. పేద రోగులకు భరోసా కల్పిస్తూ మంజూరు చేయిస్తున్నామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ టిఆర్ఎస్ ఇంఛార్జి రామిడి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కెటిఆర్‌కు పూల మొక్క అందజేస్తున్న సుందర్‌రెడ్డి

మంత్రి కెటిఆర్‌కు పూల మొక్క అందజేస్తున్న సుందర్‌రెడ్డి

సైదాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త: మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ ఘన విజయం సాధించడంతో యాకుత్ పుర నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, ఐఎస్ సదన్‌డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నలు బుధవారం మర్యాద పూర్వకంగా మంత్రి కెటిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుందర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు విజయంతో తెలంగాణా ప్రజానీకం ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటే ఉన్నారని మరోసారి ఋజువయిందన్నారు. బిజెపి ఎన్ని కుట్రలు, కుంతాలు చేసినా చివరకు టిఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కట్టారని అన్నారు.

టిఆర్ఎస్ గెలుపుతో అభివృద్ధికే పట్టం : ఉమా మహేశ్వర్

ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉమామహేశ్వర్

సైదాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త: మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని చంపాపేట డివిజన్ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్ మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ మునుగోడులో మద్యం, డబ్బు కుమ్మరించి బిజెపి గెలవాలని ప్రయత్నించినా చివరకు ప్రజలు టిఆర్ఎస్‌ను గెలిపించి ప్రజాస్వామ్యానికి, అభివృద్ధికే మరోసారి పట్టం కట్టారని అన్నారు.

చిలుకానగర్‌లో మంచినీటి జంక్షన్లు ఏర్పాట్లు : బన్నాల గీత

చిలుకానగర్‌లో మంచినీటి జంక్షన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, అక్టోబరు 9 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ రాఘవేంద్రనగర్‌కాలనీ, కుమ్మరికుంట, మర్రిచెట్టు, మార్కండేయ టెంపుల్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా మెరుగు పరిచేందుకు జంక్షన్లు ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బన్నాల గీత మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా మెరుగు పరిచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జంక్షన్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, కొండలరెడ్డి, మహమూద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ కోసం నమినేషన్ దాఖలు చేసిన కార్పొరేటర్ శాంతి శేఖర్

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ కోసం నామినేషన దాఖలు చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, నవంబర్ 9 ప్రభాతవార్త: స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ కోసం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రపోజల్‌గా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌తో కలిసి కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ గ్రేటర్ మున్సిపల్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ సెక్రటరీ కె. లక్ష్మికి అందజేశారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించం : కమిషనర్ నాగేశ్వర్‌రావు

మీర్‌పేట్ కార్పొరేషన్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

సరూర్‌నగర్, నవంబర్ 9 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీనగర్, ఆర్ఎన్‌రెడ్డినగర్ చౌరస్తా, నందిహిల్స్ రోడ్ నెంబర్ 6 ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను బుధవారం కమీషనర్ ఆదేశాల మేరకు టిపిఓ దేవానంద్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కూల్చివేయించారు. ఇందులో భాగంగా లక్ష్మీనగర్ కాలనీలో అక్రమంగా నిర్మించిన ప్రహరీగోడను, గేట్లను, ఆర్ఎన్‌రెడ్డినగర్ చౌరస్తాలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఒక గదిని, నందిహిల్స్ రోడ్ నెంబర్ 6లో ఏకంగా రోడ్డును ఆక్రమించి నిర్మించిన కట్టడాలను జెసిబితో కూల్చివేశారు. ఈ సందర్భంగా కమీషనర్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో అక్రమ నిరా ్మణాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నిర్మాణదారులు తప్పని సరిగా ప్రభుత్వం నుండి అనుమతులు పొందాలని ఆయన సూచించారు. అదేవిధంగా నిబంధనలకు లోబడి నిర్మాణాలు జరపాలని ఆయన అన్నారు. ఎవరైనా ఖాతరు చేసి నిర్మించినట్లయితే అట్టి వాటిని కూల్చివేస్తామని కమీషనర్ స్పష్టం చేశారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో టిపిఓతో పాటు కార్పొరేషన్ టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

రేపటి నుండి శ్రీ విజయ వినాయక దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చీకోటి ప్రవీణ్

సైదాబాద్, నవంబరు 9 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ వినయ్‌నగర్ కాలనీలోని శ్రీ విజయ వినాయక దేవాలయం చతుర్థశ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ ఛైర్మన్ చీకోటి ప్రవీణ్ కుమార్ తెలిపారు. 11వ తేదీ శుక్రవారం మొదటి రోజు గోపూజ, గణపతిపూజ, పుణ్య హవాచనము, ధ్వజారోహణం, రక్షాబంధనం, బుత్విక్ వరణం, పంచగవ్యం, అంకురారోపణ, అఖండ దీప స్థాపన, యాగశాలప్రవేశం, అగ్నిమథనం, నవగ్రహ, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, సర్వతోభద్ర మంటపం స్థాపన పూజలు, మంగళ హారతి, తీర్థప్రసాద వితరణ ఉంటుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. భక్తులందరు దేవాలయం చతుర్థశ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి గణనాథుడి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, నిమ్మ రవీందర్‌రెడ్డి, సుమిత్ర, అరుణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న న్యాయమూర్తి భూపతి, శ్రీదేవి

ఎల్.బి.నగర్, నవంబర్ 9 ప్రభాతవార్త :